ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
సోమవారం 17 నవంబరు
www.prajaswaramdaily.com
2 pm

## రజనీకాంత్, బాలకృష్ణలకు అరుదైన గౌరవం

**50 ఏళ్ల సినీ ప్రస్థానానికి గుర్తింపుగా ప్రత్యేక సత్కారం**

**గోవా ఫిల్మ్ ఫెస్టివల్‌లో సన్మానించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన**


ఢిల్లీ,ప్రజాస్వరం: ప్రముఖ నటులు రజనీకాంత్, బాలకృష్ణలకు అరుదైన గౌరవం దక్కింది. గోవాలో జరగనున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకల్లో ఇద్దరినీ ఘనంగా సత్కరించనున్నారు. చిత్ర పరిశ్రమలో 50 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సన్మానం చేయనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్ అధికారికంగా ప్రకటించారు.
గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌తో కలిసి నిర్వహించిన



విలేకరుల సమావేశంలో మంత్రి మురుగన్ ఈ వివరాలను వెల్లడించారు. "రజనీకాంత్, బాలకృష్ణ తమ సినీ ప్రయాణంలో 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం భారతీయ సినిమా చరిత్రలో ఒక మైలురాయి. వారి అద్భుతమైన నటన, ప్రజాదరణతో దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరించారు. వారి కృషికి గుర్తింపుగా ఇఫి ముగింపు వేడుకల్లో వారిని సన్మానిస్తాం" అని ఆయన తెలిపారు. ప్రతిష్ఠాత్మక ఇఫి వేడుకలు నవంబర్ 20 నుంచి 28 వరకు గోవాలో జరగనున్నాయి.

# సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

## 45 మంది సజీవదహనం



హైదరాబాద్: సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మక్కా యాత్రకు వెళ్లిన భారతీయులు ప్రయాణిస్తున్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. దీంతో 45 మంది సజీవ దహనమయ్యారు. సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో బదర్-మదీనా మధ్య ముఫరహత్ ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ఇంగ్లిష్ మీడియా కథనాలు వెల్లడించాయి.

**ప్రమాద మృతుల్లో హైదరాబాద్‌కు చెందిన 18 మంది**

హైదరాబాద్: సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద మృతుల్లో హైదరాబాద్‌కు చెందిన 18 మంది ఉన్నారు. మృతులను నగరంలోని మల్లేపల్లి బజార్‌ఘాట్‌కు చెందిన వారిగా గుర్తించారు. బస్సు-డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

**మృతుల వివరాలు..**

మృతుల్లో షెహనాజ్ బేగం, గౌసియా బేగం, రహీమున్నీసా, రహమత్ బీ, కదీర్ మహ్మద్, మహ్మద్ మౌలానా, షోయబ్ మహ్మద్, సొహైల్ మహ్మద్, మస్తాన్ మహ్మద్, పర్వీన్ బేగం, జకియా బేగం, షౌకత్ బేగం, ఫర్హీన్ బేగం, జహీన్ బేగం, మహ్మద్ మంజూర్, మహ్మద్ అలీతో పాటు మరో ఇద్దరు ఉన్నట్లు గుర్తించారు.

**ఈనెల 9న బయల్దేరి వెళ్లి..**

మెహదీపట్నం ఫ్లైజోన్ ఏజెన్సీ ద్వారా నిర్వాహకులు టికెట్లు బుక్ చేశారు. ఈనెల 9న హైదరాబాద్ నుంచి వీరంతా ఉమ్రాకు బయల్దేరారు. విజయవంతంగా మక్కా యాత్ర పూర్తిచేసుకుని మదీనాకు వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు 25 కి.మీ దూరంలో బస్సు-డీజిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి.

**ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి**




సౌదీ అరేబియాలో జరిగిన ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. రియాద్‌లోని ఎంబసీ, జెడ్డాలోని కాన్సులేట్ కావాల్సిన సహాయం అందిస్తున్నాయని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సౌదీ అరేబియా ప్రభుత్వ అధికారులతో భారత ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.

**మరిన్ని వివరాలు సేకరిస్తున్నాం: కిరణ్ రిజిజు**

సౌదీ అరేబియాలోని మదీనా-మక్కా హైవేపై జరిగిన విషాదకరమైన బస్సు ప్రమాదంలో భారతీయ యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం నన్ను తీవ్రంగా బాధించింది. మన రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులు చేస్తున్నాం. వారు మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. సాధ్యమైన అన్నిరకాల సహాయసహకారాలు అందిస్తున్నాం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. ఈ కష్ట సమయంలో దేవుడి వారికి ధైర్యం ప్రసాదించాలి

**జెడ్డాలోని కాన్సులేట్ లో పూర్తి సహాయ సహకారాలు**

**కేంద్ర మంత్రి ఎస్.జైశంకర్**



మదీనాలో భారత పౌరులకు జరిగిన ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రభావిత కుటుంబాలకు రియాద్‌లోని ఎంబసీ, జెడ్డాలోని కాన్సులేట్ పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నాయని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.
- మక్కా యాత్ర ముగించుకొని మదీనా వెళ్తుండగా.. సోమవారం తెల్లవారుజాము 1.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.


**కంట్రోల్ రూమ్ నంబర్లు: 91 79979 59754, 91 99129 19545**

సౌదీ అరేబియాలో భారతీయ యాత్రికులతో ఉన్న బస్సు ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని, అందులో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని వస్తున్న ప్రాథమిక సమాచారంపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి పూర్తి వివరాలు తెలుసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను ఆదేశించారు. ఈ దుర్ఘటనపై విదేశాంగ శాఖ, సౌదీ ఎంబసీ అధికారులతో మాట్లాడాలని, తక్షణం అవసరమైన



సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు వెంటనే ఢిల్లీలో ఉన్న కో-ఆర్డినేషన్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్ గారితో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.ఈ ఘటనపై ఎప్పటికప్పుడు వివరాలు, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ కుటుంబీకులు, బంధువులకు సమాచారం కోసం సచివాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు.
కంట్రోల్ రూమ్ నంబర్లు: 91 79979 59754
91 99129 19545

**తీవ్రంగా కలచివేసింది: ఏపీ సీఎం చంద్రబాబు**





ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన వారు మరణించడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. ప్రమాదంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

## వచ్చే ఏడాది నా వివాహం

**నటుడు సాయి దుర్గా తేజ్**



సినిమా, ప్రజాస్వరం : తన పెళ్లి వచ్చే ఏడాది చేసుకోనున్నట్లు నటుడు సాయి దుర్గా తేజ్ స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నో రోజులుగా తన పెళ్లిపై వస్తోన్న రూమర్స్‌పై స్పష్టతనిచ్చారు. "మంచి చిత్రాలు, మంచి జీవితం ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు తిరుమల వచ్చాను. కొత్త సంవత్సరం వస్తున్న తరుణంలో శ్రీవారి ఆశీస్సులు కావాలని దర్శించుకున్నాను. వచ్చే ఏడాదిలో నేను నటించిన 'సంబరాల ఏటిగట్టు' విడుదలవుతుంది. మీరంతా ఆదరిస్తారని ఆశిస్తున్నా" అని చెప్పారు.

## స్పీకర్‌కు నాలుగు వారాల గడువు

**ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీం విచారణ..**



ఢిల్లీ, ప్రజాస్వరం : తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది.

అలాగే మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్ 36వ నంబరులో ఉంది. తమ పిటిషన్లపై విచారణ చేపట్టి నిర్ణయం వెలువరించాలని కేటీఆర్ దాఖలు చేసిన మరో రిట్ పిటిషన్ 37వ నంబరులో లిస్ట్ అయింది. ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో పై గడువు ఇచ్చింది.